నృసింహుడి నిత్యకల్యాణం

కల్యాణతంతు నిర్వహిస్తున్న అర్చకులు

మఠంపల్లి, సెప్టెంబర్ 22 : మండలంలోని మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో స్వామివారి నిత్యకల్యాణాన్ని అర్చకులు ఆదివారం శాస్త్రోక్తంగా నిర్వహించారు. స్వామి వారికి పంచామృతాభిషేకం నిర్వహించి పట్టువస్త్రాలతో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, ఈఓ సిరికొండ నవీన్, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

సూర్యదేవాలయంలో ప్రత్యేక పూజలు

శిక్షణ తరగతుల్లో పాల్గొన్న అర్చకులు

అర్వపల్లి, సెప్టెంబర్ 22 : మండల పరిధిలోని తిమ్మాపురంలో గల అఖండ జ్యోతి స్వరూప సూర్యనారాయణ స్వామి ఆలయంలో ఆదివారం భక్తులు తెల్లవారుజాము నుంచే స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు చేశారు. అనంతరం మహా సౌరయాగం నిర్వహించి, అన్నదానం చేశారు. అదే విధంగా 200 మంది అర్చకులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. కార్యక్రమంలో క్షేత్ర వ్యవస్థాపకుడు జనార్దనస్వామి, నరేశ్, లక్ష్మీ నరసింహ శాస్త్రి, సాయి శర్మ, వెంకటేశ్వర శాస్త్రి ఉన్నారు.

ఘనంగా ముత్యాలమ్మ పండుగ

ముత్యాలమ్మ జాతరలో బోనాలతో మహిళలు

మఠంపల్లి, సెప్టెంబర్ 22 : మండల పరిధిలోని చెన్నాయిపాలెం గ్రామంలో ముత్యాలమ్మ పండుగను ఆదివారం ఘనంగా నిర్వహించారు. మహిళలు అమ్మవారికి బోనాలు సమర్పించి, కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామపెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

వన భోజనాలు

సామూహిక భోజనాలు చేస్తున్న గ్రామస్తులు

మేళ్లచెర్వు, సెప్టెంబర్ 22 : మండల కేంద్రంలో వనభోజన మహోత్సవాన్ని ఆదివారం గ్రామస్తులు ఘనంగా జరుపుకున్నారు. ట్రాక్టర్లు, బండ్ల మీద గ్రామశివార్లలోని చెట్ల కిందికి వెళ్లి సామూహికంగా వంటలు చేసుకొని భోజనాలు చేశారు. అనంతరం వర్షాలు సకాలంలో కురిసి పంటలు పండాలని పూజలు చేశారు. అనంతరం ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలతో ఉత్సాహంగా గడిపారు. దీంతో మండల కేంద్రంలో సందడి వాతావరణం నెలకొంది.

పెండింగ్ డీఏ, పీఆర్‌సీ కోసం కృషి

- పీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీపాల్‌రెడ్డి
- రసాభాసగా కార్యవర్గ ఎన్నికలు

అధ్యక్ష కార్యదర్శులు ఫణికుమార్,జాన్‌రెడ్డి

రామగిరి, సెప్టెంబర్ 22: ఉపాధ్యాయులకు పెండింగ్‌లో ఉన్న డీఏ, పీఆర్‌సీ విడుదల కోసం కృషి చేస్తామని పీఆర్‌టీయూటీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పింగళి శ్రీపాల్‌రెడ్డి అన్నారు. నల్లగొండలోని చినవెంకట్‌రెడ్డి ఫంక్షన్‌హాల్లో ఆదివారం నిర్వహించిన సంఘం జిల్లా సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పెండింగ్‌లో ఉన్న డీఈఓ, డిప్యూటీ డీఈఓ, ఎంఈఓ, జేఎల్ పదోన్నతులను కూడా పూర్తి చేసేలా ప్రభుత్వంతో సంప్రదించి చర్యలు తీసుకుంటామన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే ఎజెండాగా సంఘం పనిచేస్తుందని స్పష్టం చేశారు. మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులకు అండగా ఉండి పెండింగ్‌లో సమస్యల పరిష్కారానికి జీఓలను తీసుకువచ్చామన్నారు. సమావేశంలో నాయకులు తరాల పరమేశ్, ఓరుగంటి శ్రీనివాస్, సుంకరి భిక్షంగౌడ్, కోమటిరెడ్డి నర్సింహారెడ్డి, బసిరెడ్డి రవీందర్‌రెడ్డి, రాష్ట్ర, జిల్లా నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రసాభాసగా కార్యవర్గ ఎన్నిక

పీఆర్‌టీయూటీఎస్ జిల్లా కొత్త కార్యవర్గ ఎన్నిక రసాభాసగా సాగింది. ఎన్నికల అధికారులు తిరుపతిరెడ్డి, శ్రీహరి ఆధ్వర్యంలో ఎన్నికలను ప్రారంభించారు. అధ్యక్షుడిగా డీవీఎస్ ఫణికుమార్ పేరు ప్రకటించగానే సమావేశంలో గందరగోళం ప్రారంభమైంది. ఇప్పటి వరకు జిల్లా ప్రధానకార్యదర్శిగా వ్యహరించిన కాలం నారాయణరెడ్డికి అవకాశం ఇవ్వాలని ఉపాధ్యాయులు డిమాండ్ చేశారు. దాంతో ఇరు వర్గాల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. సంఘం రాష్ట్ర నాయకులు ఉపాధ్యాయులకు సర్దిచెప్పి చివరికి ఎన్నికల నిర్వహణ పూర్తి చేశారు.

అధ్యక్షుడిగా డీవీఎస్ ఫణికుమార్

పీఆర్‌టీయూటీఎస్ జిల్లా అధ్యక్షుడిగా డీవీఎస్ ఫణికుమార్, ప్రధాన కార్యదర్శి మేకల జాన్‌రెడ్డి, గౌరవాధ్యక్షుడిగా ఓరుగంటి శ్రీనివాస్, అసోసియేట్ అధ్యక్షులుగా తరాల పరమేశ్‌యాదవ్, కె.కిరణ్‌కుమార్‌ను ఎన్నుకున్నారు. పూర్తిస్థాయి కమిటీని త్వరలో ప్రకటిస్తామని వెల్లడించారు.

అక్టోబర్ 3, 4 తేదీల్లో నృసింహుడి దీక్షలు ప్రారంభం

మఠంపల్లి, సెప్టెంబర్ 22 : మండలంలోని మట్టపల్లి యోగానంద లక్ష్మీనరసింహస్వామి దీక్షలు అక్టోబర్ 3, 4తేదీల్లో ప్రారంభం కానున్నట్లు గురుస్వాములు వెంకటాచార్యులు, అయ్యప్ప ఆదివారం తెలిపారు. మాల ధరించే స్వాములకు ఆలయంలో ప్రతి శుక్రవారం రాత్రి ప్రత్యేక భజన, పూజలు ఉంటాయన్నారు. స్వామి పడిపూజ, మెట్ల పూజలు జరుపుతామని పూర్తి వివరాలకు 9553691587, 9494354641 నంబర్లను సంప్రదించాలన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED
★ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-331774-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available Minimum 4 Lines, Extra Line - Extra Amount 5% GST అదనం
పూర్తి వివరాలకు: నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.
నల్లగొండ: 9182777626 | నల్లగొండ: 9182777635 | దేవరకొండ: 9182777635
హాలియా: 9182777059 | సూర్యాపేట: 9182777630 | భువనగిరి: 9182777638
మిర్యాలగూడ: 9182777059 | కోదాడ: 9182777196 | తొలుపున్న: 9182777638

ఆగని బస్సులు.. ప్రయాణికుల వెతలు

- కట్టంగూర్‌లో ఆగని ఎక్స్‌ప్రెస్ బస్సులు
- రోడ్డుపైనే గంటల తరబడి ఎదురు చూపులు

కట్టంగూర్‌లో జాతీయ రహదారిపై బస్సు కోసం ఎదురు చూస్తున్న ప్రయాణికులు

కట్టంగూర్, సెప్టెంబర్ 22 : మండల కేంద్రమైన కట్టంగూర్‌లో ఆర్టీసీ ఎక్స్‌ప్రెస్ బస్సులు ఆగక పోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కట్టంగూర్, శాలిగౌరారం మండలాల ప్రజలు నిత్యం వివిధ పనుల నిమిత్తం హైదరాబాద్‌కు వెళ్తుంటారు. అయితే అన్ని డిపోల బస్సులు కట్టంగూర్ గ్రామం మీది నుంచే వెళ్తుంటాయి. కేవలం సూర్యాపేట డిపోకు చెందిన ఎక్స్‌ప్రెస్ బస్సులు తప్పా ఖమ్మం, కొత్తగూడెం, మధిర. సత్తుపల్లి, భద్రాచలంతో పాటు ఏపీలోని పలు డిపోలకు చెందిన ఆర్టీసీ ఎక్స్‌ప్రెస్ బస్సులు మాత్రం ఆపడం లేదు. దాంతో ప్రయాణికులు గంటల కొద్దీ రోడ్డుపైనే బస్సుల కోసం ఎదురు చూడాల్సి వస్తున్నది. కట్టంగూర్‌లో కనీసం నిలువ నీడ లేక ఎండలోనే నిల్చుని నానా అవస్థలు పడుతున్నారు. వృద్ధులు, పిల్లల అవస్థలు వర్ణనాతీతంగా ఉన్నాయి. రాత్రి సమయంలో హైదరాబాద్ నుంచి తిరిగి కట్టంగూర్‌కు వచ్చే సమయంలో చాలా బస్సుల కండక్టర్లు నకిరేకల్ లేదా సూర్యాపేట టికెట్ తీసుకుంటనే ఆపుతామని పేచీ పెడుతున్నారని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దాంతో హైదరాబాద్ నుంచి నార్కట్‌పల్లికి బసులో వచ్చి అక్కడి నుంచి ఆటోలను ఆశ్రయించాల్సి వస్తున్నదని పేర్కొంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకొని అన్ని డిపోల ఎక్స్‌ప్రెస్ బస్సులు కట్టంగూర్‌లో ఆపేలా చూడాలని ప్రజలు కొరుతున్నారు.

కార్యకర్త కుటుంబానికి బీమాచెక్కు అందిస్తున్న మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు

కార్యకర్తల కుటుంబాలకు అండగా బీఆర్ఎస్

- మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు

అడవిదేవులపల్లి, సెప్టెంబర్ 22: ప్రమాదవశాత్తు మృతి చెందిన కార్యకర్తల కుటుంబాలకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. మండలంలోని ముదిమాణిక్యం గ్రామానికి చెందిన గువ్వల పెద్దసైదయ్య ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందాడు. అతడికి పార్టీ బీమా సదుపాయం కల్పించడంతో కుటుంబానికి రూ.2 లక్షల ఎక్స్‌గ్రేషియా మంజూరైంది. ఆదివారం మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు సదరు చెక్కును మృతుడి భార్య లక్ష్మమ్మకు అందించారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ జిల్లా వైస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, రైతుబంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ కుందూరు వీరకోటిరెడ్డి, మాజీ ఎంపీపీ ధనావత్ బాలాజీనాయక్, మాజీ జడ్పీటీసీ కుర్ర సేవ్యానాయక్, ఆంగోతు లలితాహతీరాంనాయక్, నాయకులు కొత్త మల్రెడ్డి, బండి వెంకటేశ్వర్లు, నాగార్జున, సింగన్న, మధు, శ్రీను, చిన్నా, కట్టెబోయిన నాగరాజు, వినోద్ పాల్గొన్నారు.

రామారావు విగ్రహం ఆవిష్కరణ

మండలంలోని చిట్యాల గ్రామంలో ఏర్పాటుచేసిన దివంగత బీఆర్ఎస్ నాయకుడు బొమ్మరబోయిన రామారావు విగ్రహాన్ని ఆదివారం మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు ఆవిష్కరించారు. విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలపై ఉద్యమించాలి

- సీపీఎం జిల్లా కార్యదర్శి సుధాకర్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న సుధాకర్‌రెడ్డి

త్రిపురారం/రామరి, సెప్టెంబర్ 22: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలకు కార్యకర్తలు సిద్ధం కావాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని పెద్దదేవులపల్లి, నల్లగొండలోని పానగల్ 1, 2, 3 వార్డు ల్లో నిర్వహించిన పార్టీ సమావేశాల్లో ఆయన మాట్లాడారు. కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన మోదీ ప్రభుత్వం జమిలీ ఎన్నికలను తీసుకురావడానికి ప్రయత్నం చేస్తుందని, ఇది ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధమన్నారు. మోదీ ప్రభుత్వం ప్రైవేటీకరణ విధానాలను అనుసరిస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను పెట్టుబడిదారులకు అప్పగిస్తున్నదని విమర్శించారు. మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ తమ పబ్బం గడుపుకుంటున్నదని పేర్కొన్నారు. రాంష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు చందన సుధాకర్, సీహెచ్.లక్ష్మీనారాయణ, దైద శ్రీను, చందనబోయిన లక్ష్మయ్య, సింగం సైదులు, అంజయ్య, రామకృష్ణ, మల్లయ్య, భిక్షం, వెంకటయ్య, వెంకట్రాములు, దండెంపల్లి సత్తయ్య, కుంభం కృష్ణారెడ్డి, రుద్రాక్ష శేఖర్, కవిత, జానయ్య పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

- సరైన వైద్యం చేయక పోవడం వల్లే మృతి చెందిందని బంధువుల ఆందోళన

పెద్దఅడిశర్లపల్లి, సెప్టెంబర్22 : మండలంలోని బాలాజీనగర్‌కు చెందిన మేఘావత్ స్వప్న (23) ఆదివారం దేవరకొండ ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది. అయితే మేఘావత్ స్వప్న శనివారం జ్వరంతో బాధపడుతుండగా కుటుంబ సభ్యులు ఆమెను స్థానిక ఆర్ఎంపీ వద్దకు తీసుకెళ్లగా అతను ఇంజక్షన్ వేశాడు. దాంతో ఆమె తీవ్ర అస్వస్థతకు గురవడంతో దేవరకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అయితే సదరు ఆర్ఎంపీ ఇంజక్షన్ వేయడం వల్లే స్వప్న ఆరోగ్యం క్షీణించిందని కుటుంబ సభ్యులు ఆరోపిస్తూ గ్రామంలో ఆందోళన నిర్వహించారు. ఈ విషయమై పెద్ద మనుషులు జోక్యం చేసుకొని సర్తి చెప్పినట్లు సమాచారం. ఈ విషయమై తమకు ఫిర్యాదు అందలేదని గుడిపల్లి పోలీసులు తెలిపారు.

ఆర్థిక సాయం

నందికొండ, సెప్టెంబర్ 22 : నాగార్జునసాగర్ హిల్‌కాలనీకి చెందిన పగిడిమర్రి వెంకటేశ్వర్లు, కుమారి దంపతులు అనారోగ్యంతో బాధపడున్నారు. పేదరికం కారణంగా వైద్యం చేయించుకోలేని పరిస్థితిలో ఉండడంతో వీబీఎన్ ఫౌండేషన్ నిర్వాహకుడు దాసరి నవీన్ ఆదివారం వారికి రూ.10 వేల ఆర్థిక సాయం అందించారు.

ఆర్యవైశ్యులు సమాజ సేవాలో ముందుండాలి : జనార్దన్

కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 22 : ఆర్యవైశ్యులు సమాజ సేవలో ముందుండాలని ఆర్యవైశ్య సంఘం మండలాధ్యక్షుడు పూరే జనార్దన్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని వాసవీ మాత ఆలయంలో నిర్వహించిన సంఘం మండల సమావేశంలో ఆయన మాట్లాడారు. మండల కేంద్రంలో మహాత్మా గాంధీ విగ్రహ ఏర్పాటుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో సంఘం మండల ప్రధాన కార్యదర్శి మిర్యాల శ్రీనివాస్, కోశాధికారి ముచ్చర్ల కరుణాకర్, గౌరవాధ్యక్షుడు రాచమళ్ల నర్సింహ, పట్టణ ప్రధాన కార్యదర్శి దాచేపల్లి నరేందర్, కోశాధికారి కర్నాటి శ్రీనివాస్, బచ్చు వెంకటేశ్వర్లు, బూర్గు కుమార్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

త్రిపురారం, సెప్టెంబర్ 22: శనివారం ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురియడంతో మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్‌లో 8ఎంవీఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోయిందని, సోమవారం దానికి మరమ్మతులు నిర్వహిస్తున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ రవీందర్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. దాంతో త్రిపురారం, ఎన్ఎస్.పురం, బెజ్జికల్, మర్రిగూడెం, కంపసాగర్, కోమటిగూడెం, దుగ్గెపల్లి, ముకుందాపురం గ్రామాకు సోమవారం ఉదయం 10 నుంచి సాయంత్రం 4గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు. వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.

ఉత్తమ 108 పైలట్లుగా సోమేశ్, అరుణ్

అవార్డు అందుకుంటున్న సోమేశ్, అరుణ్

మాడ్గులపల్లి, సెప్టెంబర్ 22: మండలంలోని కుక్కడం గ్రామానికి చెందిన బొంగర్ల సోమేశ్, బీరావత్ అరుణ్‌నాయక్ 108 సర్వీస్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చర్చి స్టార్ పైలట్ అవార్డును అందుకున్నారు. సోమవారం నల్లగొండలో జిల్లా సూపర్‌వైజర్ మధు, జిల్లా ప్రోగ్రాం మేనేజర్ నజీరొద్దీన్ చేతులమీదుగా అవార్డును అందుకున్నారు.

ప్రజా సంక్షేమాన్ని విస్మరించిన ప్రభుత్వం : బీఆర్ఎస్

రామ్ సైదులు

గరిడేపల్లి, సెప్టెంబర్ 22 : ప్రజల సంక్షేమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని బీఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి రామ్ సైదులు విమర్శించారు. మండల కేంద్రంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సీఎం రేవంత్, మంత్రులు హెలికాప్టర్లలో తిరిగేందుకు పోటీ పడుతున్నారు తప్ప అభివృద్ధిని పట్టించోవడం లేదని ఆరోపించారు. రాష్ట్రంలో అన్నదాతలు, చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటి వరకు వరద బాధితులకు నష్టపరిహారం ఇవ్వకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తుందని మండి పడ్డారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సారథ్యంలో కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక పాలనను అడుగడుగున ఎండగడుతామని హెచ్చరించారు.

హామీల అమల్లో కాంగ్రెస్ విఫలం : బీఆర్ఎస్

నూతనకల్, సెప్టెంబర్ 22 : హామీల అమల్లో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మున్న మల్లయ్య విమర్శించారు. మండల కేంద్రంలో ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ కొద్ది మంది రైతులకు రుణమాఫీ చేసి కాంగ్రెస్ పార్టీ సంబురాలు చేసుకోవడం సిగ్గు చేటన్నారు. సీఎం రేవంత్ ప్రజారోగ్యాన్ని గాలికి వదిలేశారని ఆరోపించారు. ప్రభుత్వ దవాఖానలు సమస్యలతో కొట్టు మిట్టాడుతున్నాయని, జీపీలకు నిధులు లేక పారిశుధ్యం పడకేసిందన్నారు. చెత్త ట్రాక్టర్లు మూలకు పడ్డాయని, రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేయడంలో ఘోరంగా విఫలమైందని మండి పడ్డారు. ఈ సమావేశంలో నాయకులు చూడి లింగారెడ్డి, బత్తుల సాయిలుగౌడ్, గాడ్దల లింగరాజు, రేసు వెంకటేశ్వర్లు, బత్తుల విద్యాసాగర్, ఉప్పుల వీరుయాదవ్, విజయ్, కనకటి మహేశ్, వెంకన్న, కోత్వాల మహేశ్ ఉన్నారు.

ముత్యాలమ్మ గుడి నిర్మించాలని ఎమ్మెల్యే సామేల్‌కు వినతి

ఎమ్మెల్యే సామేల్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న కొమ్మాల ఎస్సీ కాలనీ వాసులు

అర్వపల్లి, సెప్టెంబర్ 22 : మండల పరిధిలోని కొమ్మాల ఎస్సీ కాలనీలో ముత్యాలమ్మ గుడి, నూతన కమిటీ హాల్, డ్రైనేజీ నిర్మాణం, పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని కాలనీ వాసులు ఆదివారం ఎమ్మెల్యే మందుల సామేల్‌ను హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో ఆదివారం కలిసి వివరించారు. దీనిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు. కలిసిన వారిలో సూరారపు వెంకటాద్రి, గంగదారి శ్రీనివాస్, సైదులు, అర్జున్, శ్రీను, శ్రీరాములు, పరమేశ్, వెంకన్న ఉన్నారు.

సమావేశమైన అండర్ పాస్ నిర్మాణ వ్యతిరేక కమిటీ సభ్యులు

అండర్ పాస్ నిర్మిస్తే ఆమరణ దీక్ష చేస్తాం

తిరుమలగిరి, సెప్టెంబర్ 22 : మున్సిపాలిటీలోని తెలంగాణ చౌరస్తాలో జాతీయ రహదారి ఏర్పాటులో భాగంగా అండర్ పాస్ నిర్మిస్తే ఆమరణ దీక్ష చేస్తామని నిర్మాణ వ్యతిరేక కమిటీ సభ్యులు అన్నారు. ఆదివారం సభ్యులు సమావేశమై మాట్లాడుతూ ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతున్న పట్టణ చౌరస్తాలో అండర్ పాస్ నిర్మిస్తే అభివృద్ధి కుంటుపడుతుందని, చిరు వ్యాపారులు వీధిన పడుతారన్నారు. ముఖ్యంగా చౌరస్తాలోనే విద్య, వ్యాపార, వాణిజ్య పరంగా అభివృద్ధి చెందుతున్నదన్నారు. దీనికి తోడు తిరుమలగిరి పాత గ్రామం నుంచి చౌరస్తాకు అండర్ పాస్ అడ్డు గోడగా మారుతుందన్నారు. అధికారులు పట్టించుకోకుంటే కమిటీ ఆధ్వర్యంలో రాస్తారోకో, ధర్నాలు చేపట్టి దీక్షలు చేపడుతామని హెచ్చరించారు. నేడు చౌరస్తాలో ధర్నా నిర్వహిస్తామని విజయవంతం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు సతీశ్‌కుమార్, మూల రవీందర్‌రెడ్డి, బత్తుల శ్రీను, గుండా భాస్కర్, గజ్జల శేఖర్, కడెం లింగయ్య, కొత్తగట్టు మల్లయ్య, కొండల్‌రెడ్డి, సోమయ్య, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టు కుటుంబానికి ఆర్థికసాయం

ఆర్థికసాయం అందిస్తున్న జర్నలిస్టులు

నూతనకల్, సెప్టెంబర్ 22 : నమస్తే తెలంగాణ దినపత్రిక ఆత్మకూర్(ఎస్) మండల విలేకరి బోయిళ్ల చంద్రశేఖర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా మండల జర్నలిస్టు ఫోరం ఆధ్వర్యంలో రూ.1.08లక్షలను ఆదివారం ఆయన కుటుంబ సభ్యులకు అందించారు. కార్యక్రమంలో జర్నలిస్టులు భూపతి రాములు, జలగం మల్లేశ్, జంగ జానయ్య, మడ్డి మల్లేశ్, దేవరకొండ సుందర్, జెల్లా రాము, మేడి కృష్ణ, జుజ్జురు సైదులు ఉన్నారు.

చిన్నారులకు ఆర్థిక సాయం


చిన్నారుల నాయనమ్మకు ఆర్థికసాయం అందిస్తున్న శ్రీకాంత్‌రాజ్

మునగాల, సెప్టెంబర్ 22 : మండల పరిధి గణపవరం గ్రామంలో తల్లిదండ్రులు లేక ఉన్న ఒక్క సోదరి కూడా ఇటీవల మృతి చెందడంతో చిన్నారులు సాయిభార్గవ్, నందకిషోర్ ఒంటరిగా మిగిలిన విషయం తెలిసిందే. దీంతో తుంగతుర్తికి చెందిన ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ తాడోజు వాణి-శ్రీకాంత్‌రాజ్ ఆదివారం వారికి రూ.10వేలు ఆర్థికసాయం అందించారు. అదే విధంగా పార్థు చిన్న పిల్లల ఆస్పత్రి డాక్టర్ పార్థసారథి రూ.5వేలు అందించారు. అనంతరం చిన్నారుల సోదరి మహేశ్వరి చిత్రపటానికి నివాళులుర్పించారు. కార్యక్రమంలో బీసీ సంఘం జాతీయ కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ, చెవిరాల సీతారామయ్య, సుధాకర్‌గౌడ్, సైదులు, వీరయ్య, మణికంత, వినోద్, నరేశ్ పాల్గొన్నారు.

సమ్మేళనంలో పాల్గొన్న శారదా విద్యామందిర్ పూర్వ విద్యార్థులు

ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న నల్లగొండలోని మమతా హైస్కూల్ పూర్వ విద్యార్థులు, పాఠశాల కరస్పాండెంట్ యానాల ప్రభాకర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ జగదీశ్వర్‌రెడ్డి, హెచ్ఎం ఎస్. వెంకట్‌రెడ్డి

నల్లగొండలోని చినవెంకట్‌రెడ్డి ఫంక్షన్‌హాల్లో నిర్వహించిన సమ్మేళనంలో తిప్పర్తి మండలంలోని పజ్జూరు జడ్పీహైస్కూల్ 1987-88 బ్యాచ్ పూర్వ విద్యార్థులు

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

చిట్యాల, సెప్టెంబర్ 22 : మండలంలోని వట్టిమర్తి జడ్పీహెచ్ఎస్‌లో 2001-2002 బ్యాచ్ టెన్త్ విద్యార్థులు ఆదివారం పాఠశాల ఆవరణలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. తమకు విద్య నేర్పిన గురువులు కొండకింది అంజిరెడ్డి, కాంపల్లి రాఫెల్, కేవీఎన్ అచార్యులు, ఆర్. నీలంరెడ్డి, రవీంద్రనాథ్, గడ్డం వెంకట్‌రెడ్డి, దాసరి శ్రీరాములు, సామ వెంకట్‌రెడ్డి, గంజి పద్మ, శైలజ, జ్యోతి, సాగర్ల సత్తయ్యను సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు నర్రా భిక్షంరెడ్డి, అల్లె పరమేశ్, నర్రా విజయేందర్‌రెడ్డి, మెడబోయిన వెంకటేశ్వర్లు, సిరిపంగి దేవేందర్, పాపయ్య పాల్గొన్నారు.

పెద్దవూర : మండల కేంద్రంలోని నాగార్జున ఉన్నత పాఠశాలలో 2007-08 టెన్త్ బ్యాచ్ విద్యార్థులు పాఠశాలలో సమ్మేళనం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం కూన్‌రెడ్డి రాంరెడ్డి, కర్నాటి మునిరెడ్డి, లక్ష్మారెడ్డి, గుంటుక రామాంజిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, గోవిందరెడ్డి, శంకరాచారి, సోలోమి, రాములు, పూర్వవిద్యార్థులు జగన్, దిలీప్‌రెడ్డి, చంద్రశేఖర్, శంకర్, లాలు, అంజి, వెంకట్‌రెడ్డి, శ్రీను, అనూష, రాణి, పద్మ, శ్వేత పాల్గొన్నారు.

మర్రిగూడ : మండలంలోని యరగండ్లపల్లి జడ్పీహెచ్ఎస్ 1999-2000 బ్యాచ్ టెన్త్ విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని జరుపుకొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పొనుగోటి రవీందర్ రావు, ప్రకాశ్, మల్లయ్య, రాంరెడ్డి, మాలతి, సుధాకర్, కుక్కడపు ముత్యాలుగౌడ్, పూర్వ విద్యార్థులు కె.వెంకటరమణ, ప్రవీణ్‌కుమార్, రాజేశ్, శ్రీకాంత్, రాజు, రామాచారి, రఘురాం, రమేశ్, రాణి, అనూజ, శ్రీలత, సునీత పా